మరణించిన భర్తను తిరిగి తీసుకొచ్చేందుకు భార్య ప్రయత్నం

మిగతాది 8లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 76 | శనివారం మార్చి 01 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల -5


## ఇదండీ..కబురు..



నష్టాలు భరించలేరట.. ఖాళీగా ఉన్న ఏరియాలో లారీలు, ఆటోలు పార్కింగ్‌కు అద్దెకిస్తారట సార్!





## పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

## పనిచేయని వారి పదవులు ఊడబెరుకుతాం

- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష
- కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది
- పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సిఎం రేవంత్

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి28:

పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ్ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు.. మొదటి విడతలో కార్పొరేషన్ ఛైర్మన్లు రెండేళ్లు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు.

మిగతాద్ది 2 లో



## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

- ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్
- మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ
- తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి28:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

2లో..



## అధికారం ఇస్తే.. అభివృద్ధిపై కాక కక్షలపైనే కాంగ్రెస్ పాలన


- ఆలయాలకు కేటాయించిన నిధులు రద్దు చేయడం దుర్మార్గం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

కబురు న్యూస్,కొల్లాపూర్,ఫిబ్రవరి28:
ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అభివృద్ధి చేయడం మానేసి బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడానికి కక్షపూరితంగా పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు.

2 లో

## ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్క్

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి28:
రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. “ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవ్కెపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవ్కెపు సంక్షేమం, అభివృద్ధిప్కె దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు ప్కెనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుప్కె దృష్టి సారించాం.



2లో..



2 లో

## మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం - మంత్రి కొండా సురేఖ

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి28:

- రాణి రుద్రమదేవి నుండి నేటి వ్యాపారవేత్తల వరకూ మహిళలు సమాజానికి వెన్నెముకగా ఉన్నారని అన్నారు.
- సామాజిక పురోగతి మాత్రమే కాకుండా ఆర్థిక వృద్ధికి కూడా కీలకం అని తెలిపారు.
- ఐదేళ్లలో 1 లక్ష మంది మహిళా కోటీశ్వరులను తయారు చేయడమే లక్ష్యం.

## హరీశ్‌రావుపై మరో కేసు నమోదు

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి28:
బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్‌రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ -1 గా వంశీ కృష్ణ, ఏ -2 గా హరీష్‌రావు, ఏ-3 సంతోష్‌కుమార్, ఏ-4గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్‌ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## 'ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పని చేయాలి'

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి28::
ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలన్నారు మంత్రి సీతక్క. టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ' అధికారం అనేది వస్తుంది.. పోతుంది. కానీ 140 ఏళ్లుగా దేశానికి పార్టీ సేవలు చేస్తుంది.పార్టీ అనేది తల్లి లాంటిది.



2లో..

## భాజపా పాలనలో అన్ని విధాలుగా అణచివేత: మంత్రి ఉత్తమ్



కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి28:
సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

2లో..

# సంపాదకీయం

## పునర్విభజన పేచీ తేల్చేదెలా?

ఎప్పటినుంచో చర్చకొస్తున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అంశంపై ఎట్టకేలకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నోరువిప్పారు. ఈ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ ఇచ్చారు. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కూడా అన్నారు. ఏ విషయమైనా వివాదాస్పదమైనప్పుడు వెంటనే వివరణనిచ్చి సందేహాలను తొలగించటం ప్రభుత్వాల బాధ్యత. 2023 సెప్టెంబర్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా డీఎంకే నాయకురాలు కనిమొళి దీన్ని ప్రస్తావించారు.జనాభా ప్రాతిపదికన పునర్విభజన ప్రక్రియ అమలు చేస్తే దక్షిణాదికి, ముఖ్యంగా తమిళనాడుకు అన్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆ సమస్యే తలెత్తదని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఇప్పుడు అమిత్ షా అయినా, గతంలో మోదీ అయినా అన్యాయం జరగబోదని వాగ్దానం చేస్తున్నారు. మంచిదే. మరైతే పునర్విభజన ఎలా ఉండబోతోంది? ఏ ప్రాతిపదికన చేస్తారు? అది చెప్పనంత కాలమూ ఈ సంశయాలు సమసిపోవు. జనాభా ప్రాతిపదికనే తీసుకుంటే అన్యాయం జరుగుతుందన్నది దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న సందేహం.అందుకు ఇతరత్రా ప్రాతిపదికలు తీసుకోబోతున్నామని తేటతెల్లం చేసినప్పుడే అందరికీ స్పష్టత వస్తుంది. దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది రాష్ట్రాలు చాలా అంశాల్లో సాపేక్షంగా వెనకబడి వున్నాయి. విద్య, వైద్యం, ఆర్థికం వగైరాల్లో దక్షిణాదిదే ముందంజ. ఇదంతా జనాభాను అదుపు చేయటం వల్లనే సాధ్యమైంది. 2011 జనాభా లెక్కల ప్రకారం బిహార్‌లో జనాభా పెరుగుదల రేటు 25 శాతంగావుంటే, కేరళలో అది 5 శాతం మాత్రమే. ఎన్నికలు జరిగినప్పుడల్లా బీజేపీ 'డబుల్ ఇంజన్ సర్కారు'ను తెరపైకి తెస్తుంది. ఆ సంగతెలా వున్నా దేశానికి 'గ్రోత్ ఇంజన్' దక్షిణాది అని చెప్పవచ్చు. అందుకే పునర్విభజనపై ఉన్న సందేహాలను పారదోలటం అవసరం.జనాభా లెక్కల సేకరణ జరిగి గణాంకాలు వెల్లడైనప్పుడల్లా ఆ ప్రాతిపదికన నియోజకవర్గాల హద్దులు, చట్టసభల్లో స్థానాల సంఖ్య మార్చాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దానికి అనుగుణంగా 1951, 1961, 1971 సంవత్సరాల జనాభా లెక్కల ప్రాతిపదికన లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రాల అసెంబ్లీల్లోని స్థానాల సంఖ్య మారుతూ వచ్చింది. నియోజకవర్గాల పరిధులు కూడా మారాయి. కానీ 1976లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దీనికి బ్రేక్ వేశారు. ఆత్యయిక స్థితి కొనసాగుతున్న వేళ 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి 2001 వరకూ పునర్విభజన ప్రక్రియను స్తంభింపజేశారు. అధిక జనాభా ఉన్న రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి జనాభా పెరుగుదలను అరికడితే ఏ రాష్ట్రమూ స్థానాల సంఖ్యను కోల్పోకుండా ఉంటుందని ఆమె ప్రభుత్వం భావించింది. కానీ ఎప్పటిలా దక్షిణాది రాష్ట్రాలే జనాభా అదుపులో ముందున్నాయి. 2001లో తప్పనిసరై పునర్విభజన ప్రక్రియ మొదలెట్టినా అది కేవలం నియోజకవర్గాల పరిధుల్లో మార్పులకే పరిమితమైంది. స్థానాల సంఖ్య యథాతథంగా ఉండిపోయింది. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనను దృష్టిలో ఉంచుకునే ఆ పనిచేశారు.జనాభా పెరుగుదల రేటులో అసమతౌల్యం చాలా సమస్యలకు దారితీస్తోంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో ఒక ఎంపీ సగటున 30 లక్షలమంది జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి వుంటుంది. అదే తమిళనాడులో అయితే దాదాపు 18 లక్షలమంది జనాభాకు ప్రతినిధిగా ఉంటారు. అంటే పునర్విభజన ప్రక్రియ ప్రాతిపదిక అన్ని అంశాల్లోనూ సమతుల్యతను సాధించాల్సి వుంటుంది. 1977 నాటి లోక్‌సభలో ప్రతి ఎంపీ సగటున 10.11 లక్షల జనాభాకు ప్రాతినిధ్యంవహించారు.అయితే అన్ని నియోజకవర్గాలూ ఈ చట్రంలో ఇమిడే అవకాశం ఉండదు గనుక కాస్త అటూ ఇటూగా నిర్ణయించారు. జనాభా లెక్కల సేకరణలో ఇప్పటికే మనం నాలుగేళ్లు వెనకబడి వున్నాం. కానీ కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ అంచనా ప్రకారం ప్రస్తుత జనాభా దాదాపు 143 కోట్లు. ఈ జనాభాకు 1977 నాటి ప్రాతిపదికన ఎంపీ స్థానాలు నిర్ణయించాల్సివస్తే వాటి సంఖ్య ఇంచుమించు 1,400కు చేరుతుంది. దీని ప్రకారం యూపీ స్థానాల సంఖ్య (ఉత్తరాఖండ్ కలుపు కొని) 85 నుంచి మూడురెట్లు పెరిగి 250కి చేరుతుంది. బిహార్‌కు (జార?ండ్ కలుపుకొని) ప్రస్తుతం ఉన్న 25 స్థానాలూ 82కు చేరుతాయి. తమిళనాడుకు దాదాపు రెట్టింపు సీట్లు పెరిగి 39 నుంచి 76 అవుతాయి. కేరళకు మాత్రం ప్రస్తుతం ఉన్న 20 కాస్తా 36 అవుతాయి. నియోజకవర్గానికి 20 లక్షల జనాభా ఉండాలనుకుంటే మొత్తం స్థానాలు 707 అవుతాయి. కానీ అలా జరిగితే తమిళనాడు స్థానాల సంఖ్య ఇప్పుడున్న మాదిరే ఉండిపోతుంది. కేరళ మాత్రం రెండు స్థానాలు కోల్పోతుంది. యూపీ మాత్రం 126కు చేరుతుంది.మన నూతన పార్లమెంటు భవనం 888 మంది ఎంపీలు ఆసీనులు కావటానికి వీలుగా నిర్మించారు. ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా, ఉన్న స్థానాలు కోల్పోకుండా పునర్విభజన ఉంటుందని అమిత్ షా చెప్పటం ఊరట కలిగిస్తుంది. కానీ జమ్మూ, కశ్మీర్‌లో జరిగిందేమిటి? అక్కడ అసెంబ్లీ స్థానాలు (లద్దాఖ్ మినహా) 83 నుంచి 90కి చేరు కున్నాయి.కొత్తగా పెరిగిన 7 స్థానాల్లో హిందువులు అధికంగా వున్న జమ్మూకు 6 వస్తే, ముస్లింల ప్రాబల్యంవున్న కశ్మీర్‌కు ఒక్కటి మాత్రమే పెరిగింది. అందుకే కేవలం అన్యాయం జరగదన్న హామీ మాత్రమే సరిపోదు. పునర్విభజన ప్రక్రియకు ఇక ఎంతో సమయం లేదు గనుక దానికి అనుసరించే ప్రాతిపదికలేమిటో తేటతెల్లం చేయటం అవసరం. అది చేయనంత కాలమూ సందేహాలు ఉత్పన్నమవుతూనే ఉంటాయి. వాటిని అబద్ధాలుగా కొట్టిపారేసినంత మాత్రాన సమసిపోవు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

మొదటిపేజీ తరువాయి
మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్- 11 డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు. మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను 2024, జులై 22న కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మీతో (కిషన్ రెడ్డి) సమావేశమైన రోజు మూసీ పునరుజ్జీవన ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు సమగ్ర వివరాలతో లేఖను అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారుల బృందం మిమ్మల్ని కలిసి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారన్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# అధికారం ఇస్తే.. అభివృద్ధిపై కాక కక్షలపైనే కాంగ్రెస్ పాలన

మొదటిపేజీ తరువాయి
బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాస్తామని టైం వచ్చిన రోజున వారి సంగతి తేలస్తామని ప్రతిపక్షాలపై దాడులు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. శుక్రవారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. సింగోటంలో లింగాకారంలో లక్ష్మీనరసింహస్వామి వారు ఉండడం అన్నది చాలా ప్రత్యేకమైనటువంటి క్షేత్రంగా గమనిస్తూ ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి దగ్గరికి దర్శనం చేసుకోవడానికి వస్తూ ఉంటారని మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేకమైన క్షేత్రం కోసం కేసీఆర్ రూ. 17 కోట్లు మంజూరు చేస్తే మరి ఆ దేవుడికి ఇచ్చిన డబ్బులు కూడా జూపల్లి కృష్ణారావు క్యాన్సిల్ చేయడం అన్నది దౌర్భాగ్యం అన్నారు. ఒక ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలు ఇంకొక ప్రభుత్వంలో కొనసాగాలని పేర్కొన్నారు. కానీ ఏదో ప్రజల మీద కక్ష కట్టినట్లు దేవుడిపై కక్ష కట్టి కేసీఆర్ ఇచ్చినటువంటి రూ. 17 కోట్లను క్యాన్సిల్ చేయించడం చాలా దారుణమన్నారు. తక్షణమే క్యాన్సిల్ చేసినటువంటి డబ్బుల్ని తీసుకొని వచ్చి ఆలయ అభివృద్ధి కోసం జూపల్లి కృష్ణారావు కృషి చేయవలసిందిగా డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరపున నిలబడ్డటువంటి ఏ నాయకుడైనా సరే ఒక ఫేస్‌బుక్‌లో చిన్న పోస్టులు పెట్టిన లేకపోతే ఏదైనా నిలబడి ప్రశ్నించిన కూడా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నటువంటి ఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని చంపడం కూడా జరిగిందని గుర్తుచేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినా జూపల్లి కృష్ణారావు మంత్రివర్గంలో ఉన్నప్పటికీ కూడా పోలీస్ వాళ్ళ కేసు మీద పురోగతి లేకపోవడం అన్నది చాలా దారుణమని కేవలం ప్రభుత్వానికి హంతకులకు కొమ్ముగాస్తున్నారు తప్పితే ప్రజల పక్షాన మీరు నిలబడలేదని విమర్శించారు. జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా కొల్లాపూర్ నియోజక వర్గానికి అప్పుడప్పుడు వస్తూ టూరిస్ట్ మంత్రిగా వ్యవహారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో పండే మామిడికాయలను దేశంలోని నలుమూలాలతోపాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి జరుగుతుంటాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కొల్లాపూర్ ప్రాంతంలో మామిడి మార్కెట్ మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి ఎక్కడ కూడా కనబడడం లేదు.. పదేపదే ప్రభుత్వం ఊదరగొడుతూ రైతుబంధు రుణమాఫీ అని చెప్పారు. కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఎక్కడ అమలు జరగలేదు. జనవరి 26 తేదీలోపు టకీటకీ మని రైతు భరోసా డబ్బులు పడతాయన్నారు. ఇప్పుడు మళ్లీ మార్చి 30 అని చెప్తున్నారు. కనీసం ఆ తేదీలోపైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. ప్రభుత్వము రైతులను, విద్యార్థులను ఆదుకుంటలేదన్నారు. ఇతర పార్టీ నాయకులపై కక్ష కట్టి వారిపై ఆగడాలకు పడుతున్నారన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయకుండా బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. నిన్న రాత్రి సాతపూర్ గ్రామంలో ఇవాళ మీటింగ్ కోసం ఫ్లెక్సీ కడుతుంటే బీఆర్ఎస్ కార్యకర్త పరమేష్‌పై దారుణంగా 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కలసి దాడి చేశారన్నారు. నీతి నిజాయితీగా పనిచేసి కొట్లాడి తెలంగాణను తీసుకొచ్చామన్నారు. ప్రతిపక్షాల మీద దాడి చేస్తే ఏమొస్తుందన్నారు. ముఖ్యమంత్రి మీ మహబూబ్‌నగర్ జిల్లా గడ్డ మీద నుంచి చెప్తున్నాను. మేము కూడా పింకు బుక్ మెయింటెన్ చేస్తాము. కార్యకర్తలపై నాయకులపై దాడి చేసిన వారి చిట్టా రాస్తాం మా టైం వచ్చినప్పుడు చెప్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్, దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

మొదటిపేజీ తరువాయి
పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఇక, మార్చి 10వ తేదీ లోపు ఇంఛార్జ్ మంత్రులు జిల్లాకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.. వాటికి సంబంధించిన జాబితా సిద్ధం చేయండి.. అందరికీ పదవులు ఇచ్చేద్దాం.. అలాగే, పదవులు వచ్చిన వాళ్ళు.. పదవి వచ్చింది నేను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారు.. పదవి రాని వారు, పదవి రాలేదు కదా నేననేందుకు పని చేయడం అని అనుకుంటున్నారు.. మంచిని మైక్ లో చెప్పండి.. ఇక, పార్టీ నాయకులకు నా విజ్ఞప్తి.. ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పండి అన్నారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదు.. ఆయన ప్రమోట్ చేసుకున్నారు.. టాక్స్ కలెక్షన్ లో తెలంగాణ నే టాప్.. ఆరో ప్లేస్ లో గుజరాత్ ఉంది.. విదేశీ పెట్టుబడులు తెచ్చింది తెలంగాణ.. వరి ధాన్యం పండించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కాళేశ్వరం లేకుండానే కోటి 56 లక్షల టన్నులు పండించామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అలాగే, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కసి తగ్గొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మేము కష్ట పడుతున్నాం.. మీరంతా కష్ట పడాలన్నారు. అనుకూల వాతావరణం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడండి అని చెప్పుకొచ్చారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అందరు అక్కడికి వెళ్లారు.. రెస్క్యూ ఆపరేషన్ ను మంత్రులు దగ్గరుండి మరి పరిశీలించారు అని చెప్పారు. ఇక, కాస్మటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదు.. మనం పెంచాము అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# భాజపా పాలనలో అన్ని విధాలుగా అణచివేత: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్:
సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

# మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి
మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామన్నారు మంత్రి కొండా సురేఖ. చారిత్రక నాయకురాలు రాణి రుద్రమదేవి నుంచి మొదలుకొని నేటి వ్యాపారవేత్తల వరకూ మహిళలు సమాజానికి వెన్నెముకగా ఉన్నారన్నారు. విమెన్స్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆఫ్ ఎంట్రపెన్యూన్ అండ? బీ2బీ ఎక్స్ పో 2025లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. 'మహిళా సాధికారత సామాజిక పురోగతి మాత్రమే కాదని, ఆర్థిక వృద్ధికి కీలకం. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో లక్ష మంది మహిళా కోటీశ్వరులను తయారు చేయడానికి ప్రభుత్వ చేయూత. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు & నైపుణ్యాభివృద్ధి. వీ-హబ్: దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రం ఆధ్వర్యంలో మహిళా ఆంట్రప్రెన్యూర్‌ల కోసం తొలి ఇన్‌క్యూబేటర్. T-IDEA & మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు. పాడి, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్ వంటి రంగాలకు మద్దతు. ఐటీ, సౌరశక్తి, లాజిస్టిక్స్ వంటి రంగాలలో మహిళలను ప్రోత్సహించడం. దేశ వ్యాప్తంగా మహిళా ఆంట్రప్రెన్యూర్‌లకు COWE మార్గదర్శకత్వం, మద్దతు అందిస్తుండడం అభినందనీయం. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్రను బలపరిచేందుకు, రాష్ట్ర ఆర్థిక పురోగతికి నాయకత్వం వహించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది' అని కొండా సురేఖ వెల్లడించారు.

# ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్క్

మొదటిపేజీ తరువాయి
వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం.
స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమ్కెన న్కెపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలప్కె అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# 'ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పని చేయాలి'

మొదటిపేజీ తరువాయి
తల్లి లేకపోతే పిల్లలు అనాథలు అవుతారు. కాబట్టి క్షేత్ర స్థాయిలో పార్టీ జెండా పండగ కార్యక్రమాలు చేయాలి.
గ్రామ గ్రామాన ప్రభుత్వ కార్యక్రమాలు వివరించాలి. అర్హులకు పథకాలు అందేలా చూడాలి. ప్రజల్లోకి విస్తృతంగా ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకు వెళ్ళాలి. భవిష్యత్ లో పార్టీ బలోపేతం కు ఉపయోగ పడుతుంది. రాహుల్ గాంధీ చరిత్మకమైన భారత్ జోడొ యాత్ర చేశారు. నిర్మాణాత్మకంగా పార్టీ పటిష్టత కోసం పని చేయాలి. మరో వందేళ్లు పార్టీ నిలబడేలా కార్యాచరణ తీసుకోవాలి. పార్టీ లోకి కొందరు వస్తుంటారు పోతుంటారు.. అవేవీ పట్టించుకో వద్దు' అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# బంగారు పోచమ్మ వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించిన కమిటీ సభ్యులు



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 28**
బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని బీడీ వర్కర్ కాలనీలో శుక్రవారం బంగారు పోచమ్మ ఆలయ తొమ్మిదో వార్షికోత్సవ కరపత్రాలను సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు పోచమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలను ఈనెల మూడో తేదీ నుండి 9వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దాసరి గంగాధర్, రమేష్ గౌడ్, బాలరాజు, నర్సింగ్, తుకారం, సాదు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇంటి నంబర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 28**
బాన్సువాడ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు జరుపుతూ యదేచ్ఛగా ఇంటి నంబర్లను వేయించుకొని రిజిస్ట్రేషన్ లు చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూములలో యదేచ్ఛగా నిర్మాణాలు జరుపుతూ, ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన ఇండ్లను సైతం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్న వారికి మోటివేషన్ ధ్రువపత్రాలు అందించకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అక్రమ భూములను యదేచ్ఛగా అధికారికంగా ధ్రువపత్రాలు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తుప్తి ప్రసాద్, నాయకులు గుడుగుట్ల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి,సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో వైజ్ఞానిక నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యం... ప్రిన్సిపల్ నాగ పరమేశ్వరరావు



**కబురు న్యూస్ బీర్కూర్ ఫిబ్రవరి 28**
విద్యార్థులలో చిన్ననాటి నుండి వారిలో దాగివున్న వైజ్ఞానిక నైపుణ్యాన్ని వెలికి తీయడమే తమ లక్ష్యమని పాఠశాల ప్రిన్సిపాల్ నాగ పరమేశ్వరరావు అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులకు తల్లిదండ్రులు వాటిని తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ






శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా, భవిష్యత్తులో ప్రాథమిక విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాలలో నేషనల్ సైన్స్ డే

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 28 :**
నిజామాబాదులోని వినాయకనగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర సి.ఐ శ్రీనివాసరాజు,ఎస్సై శ్రీకాంత్,డా.సీతారామరాజు హాజరై పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజక్టులను చూసి పిల్లలను,వారికి సహకరించినటువంటి ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లలలో శాస్త్ర పరమైన దృక్పథం పెంపొందుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్



శ్రీధర్,శ్రీవిద్య, సతీష్ రెడ్డి,అకాడమీక్ కో ఆర్డినేటర్ మహిపాల్,ప్రిన్సిపాల్ రామకృష్ణ చౌదరి,డీన్ సుంకరి రాజ్ కుమార్,ఇంచార్జిలు,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫ్యాషన్ డిజైనింగులో రాణిస్తున్న ఇన్ఫినిటీ యాజమాన్యానికి అభినందనలు

**- ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు భారత దేశ కీర్తి ప్రతిష్ఠలు పెంచేలా చూడాలి...**
**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ....**






**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 28 :**
ఫ్యాషన్ డిజైనింగ్ అంటే పెద్ద పెద్ద నగరాలకు చెందినదని అపోహ ఉండేదని ఇన్ఫినిటీతో ఇందూరుకు తీసుకువచ్చిన యాజమాన్యానికి అభినందనలు తెలుపుతున్నామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం నగరంలోని శ్రీ లక్ష్మీ కళ్యాణ మండపంలో ఇన్ఫినీటి హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్ భారత్ టెక్స్ టైల్ ఎక్స్పో కాన్సెప్ట్ టు క్రియేషన్ అనే కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థులచే కలశాల చైర్మన్ రత్నాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,మాజీ జెడ్పి చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు,మాజీ నగర మేయర్ నీతూ కిరణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైనింగ్ అంటే బెంగళూరు,ముంబాయి,ఢిల్లీ,కలకత్తా,హైదరాబాద్ లాంటి నగరాలకి పరిమితమైందని,మన జిల్లాలో కూడా విద్యార్థులను తయారు చేయవచ్చన్న సంకల్పంతో చైర్మన్ రత్నాకర్ ఇన్ఫినిటీ కళాశాల ను ప్రారంభించి 45 దేశాలలో వారి విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్ప విషయం అన్నారు. నిజామాబాద్ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తున్న రత్నాకర్ ను అభినందిస్తున్నమన్నారు. ఫ్యాషన్ డిజైనింగ్ అంటేనే చాలా కాస్లీ గా ఉంటుందని అపోహతో ఉన్నారని,నిజామాబాదులో విద్యార్థులకు తక్కువ ఫీజుతో అందించడం తో చాలామంది విద్యార్థులు హెూటల్ మేనేజ్మెంట్,ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు చదవడానికి ముందుకొస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,వరంగల్ లో ఉన్న టెక్స్ టైల్ పార్క్ ను ఇన్ఫినిటీ కళాశాల విద్యార్థులచే సందర్శించాలని సూచించారు. ఇన్ఫినిటీ కళాశాల చైర్మన్ రత్నాకర్ మాట్లాడుతూ..ఫ్యాషన్ డిజైనింగ్ లో అవకాశాలకు కొదవలేదన్నారు. మా మీద నమ్మకంతో విద్యార్థులను మా కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటివరకు 45 దేశాలలో మా విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. 2016 సంవత్సరంలో కళాశాలను నెలకొల్పామని,ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరం లోకి అడుగుడుతున్నమన్నారు. ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మా విద్యార్థులు తయారుచేసిన డిజైనింగ్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసలు కురిపించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ నీతూ కిరణ్,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు గుజ్జేటి నర్సయ్య,బీసీటియు అద్యక్షులు మాడవేడి వినోద్ కుమార్,అధ్యాపక బృందం మాధురి అక్షర,శివకుమార్,శశి,సుశీల్,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవనశైలిలో సైన్స్ చాలా ముఖ్యమైంది

**- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్...**






**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 28 :**
నిత్య జీవన శైలిలో సైన్సు చాలా ముఖ్యమైందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ విద్యార్థులకు తెలిపారు. విద్యార్థి దశ నుండి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నప్పుడే సైన్స్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వారు సూచించారు.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు,సైన్స్ లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత నర్ర రామారావు,జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్,అర్బన్ సిడిపిఓ జిల్లా ఇన్చార్జి సంక్షేమ అధికారిని సౌందర్య,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత విజయానందరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ప్రతి నిమిషం గడవడం అంటే కేవలం సైన్స్ తో ముడిపడి ఉంటుందని వారు తెలిపారు.. విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల పరిశోధనలు చేసినప్పుడు వారి మెదడులో శాస్త్రీయ దృక్పథం అలవాడుతుందని చెప్పారు.. ఎప్పుడైతే శాస్త్రీయ దృక్పథం అనేది పిల్లల్లో అలవాటుతుందో వారికి తెలియకుండానే వారి మెదడు వారి దృష్టి ఎప్పుడు శాస్త్రీయ దృక్పథం వైపు అలాగే వారికి మేధాశక్తి పెరుగుతుందని తెలిపారు.. ఈ మేధో శక్తి ద్వారా విద్యార్థుల నడవడిక అలాగే చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం అలాగే క్రీడల వైపు మళ్లుతుందన్నారు. పిల్లలు కూడా ఎలాంటి చెడు అలవాట్లవైపు మొగ్గుచూపి ఆస్కారం ఉండదని తెలియజేశారు. స్నేహ సొసైటీ అందుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ విద్యుత్ ప్రయోగం,జల విద్యుత్ ప్రయోగం,మానవ శ్వాస వ్యవస్థ ఇతర ప్రయోగాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు.. ఇంతగా అంధ మానసిక దివ్యంగా విద్యార్థుల్లో మేధో సంపత్తి పెంచే దిశగా స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య,అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి,మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# మేరు కులస్తుల సమస్యపై అసెంబ్లీలో గళమెత్తుతా

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 28 :**
టైలర్స్ పని చేసుకునే మేరు కులస్తులు ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్నారని వాళ్ళ న్యాయపరమైన డిమాండ్లను అసెంబ్లీలో లేవనేత్తుతనని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హామీ ఇచ్చారు. జాతీయ టైలర్స్ డేను పురస్కరించుకుని శుక్రవారం మేరు టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదర్శనగర్ మేరు సంఘంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సాహించే విదంగా విశ్వకర్మ యోజన పథకం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం ధ్వరా కుల వృత్తులు చేసుకునేవారికి చేయూతగా పని నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణ తరగలు, శిక్షణ సమయంలో 500 ఉపకారవేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. పనిముట్లు ఇతర పరికరాలకు ఎటువంటి పూచి







నిధులు కేటాయించాలని,మేరు కుల వృత్తులు చేసుకునే వారికీ ప్రభుత్వం చొరవ తీసుకోని ? లక్షల ఇన్సూరెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు. అలాగే 50 ఏళ్ళు పై బడిన మేరు సోదరులకు పెన్షన్ సదుపాయం కూడా కల్పించాలని,బట్టలు కుట్టే దర్జీ సోదరి,సోదరిమనులకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు చేపట్టి కుల వృత్తులు చేసుకునే వారికీ చేయూతనివ్వాలని అన్నారు. అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా కుల వృత్తి చేసుకునే వారికీ ధన్ పాల్ లక్ష్మి బాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మేరు కులావృత్తులు చేసుకునే వారికీ ఉచిత కరెంటు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మేరు కుల కార్పొరేషన్ ఏర్పాటుకు పరిమితం కాకుండా మేరు కుల సంఘం అభివృద్ధికి తగిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగ కిషన్, జిల్లా అధ్యక్షులు సోమ హనుమంతరావు? ప్రధాన కార్యదర్శి కొట్టూర్ దేవదాస్, కోశాధికారి కొట్టూర్ చంద్రకాంత్,నగర అధ్యక్షులు దశరథం,మాజీ కార్పొరేటర్లు గడుగు రోహిత్,ఎర్రం సుదీర్,మేరు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయి పాఠశాలలో సైన్స్ డే వేడుకలు...









**కబురు న్యూస్, బోధన్ ఫిబ్రవరి 28..**
నేషనల్ సైన్స్ డే సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా సైన్స్ ఆఫీసర్ గంగా కిషన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రకృతితో మమేకం అవుతూ ప్రశ్నలను సందిస్తే ఆ జవాబులే సైన్స్ అని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త కావాలని సూచించారు. భారతదేశానికి విద్యార్థులు శాస్త్రవేత్తగా రూపొంది సేవ చేయాలని వాటికోసం ఈ సైన్స్ డే లు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను కోరారు. సైన్స్ అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింప చేయాలని సూచించారు. ప్రశ్నిస్తేనే జవాబులు వస్తాయని ఆయన అభిలాషించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ విద్యార్థుల ఎగ్జిబిషన్ చూసి విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ అకాడమిక్ ఇంచార్జ్ సువర్చల, మేనేజర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# మేరు కులస్తులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని వినతి.




**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 28**
మేరు కులస్తులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ మేరు కులస్తులు శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హన్మాండ్లు, భాస్కర్, మహేష్, సురేష్, దేవదాస్, వెంకటేష్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయి ప్రసన్న పాఠశాల వార్షికోత్సవ వేడుకలు...



**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 28..**
బోధన్ పట్టణంలో శ్రీ సాయి ప్రసన్న ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు సినీ నటుడు మానం



కోటేశ్వరరావు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సామ నర్సారెడ్డి లు ముఖ్య అతిధులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని తగిన కృషికి పాటు పడాలని సూచించారు. చేసే పనిని కష్టంతో పాటు ఇష్టపడి చేయాలన్నారు. తల్లితండ్రులతో పాటు గురువులను గౌరవించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా ఉండాలన్నారు. ఈ సందర్బంగా చిన్నారులు చేసిన డాన్స్ ప్రదర్శన చూపరులను అబ్బురపరిచాయి. ముందుగా వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ జయప్రకాశ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, ట్రస్మా పట్టణ అధ్యక్షులు హరికృష్ణ, యార్లగడ్డ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ఇమ్రాన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి



## - డిఈవోకి ఏఐఎస్ఎఫ్ వినతి...

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 28 :**
జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్,కార్పొరేట్ స్కూల్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిఈవోకు ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ, కార్పోరేట్ స్కూల్ లో ఇష్టానుసారంగా విద్యార్థులను,విద్యార్థి తల్లిదండ్రులను మభ్య పెడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారన్నారు. ఈ ప్రక్రియను అఖిల భారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్,కార్పొరేట్ స్కూల్ విద్యార్థులు ఉన్న కార్పోరేట్ విద్యార్థులను తమ స్కూల్ లొ చేర్చుకోవడానికి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయన్నారు.ముఖ్యంగా శ్రీ చైతన్య,నారాయణ,అల్ఫోర్స్ జిల్లా వ్యాప్తంగా ఏజెంట్లను,పీఆర్వో లను,నిరుద్యోగ యువతను పెట్టుకొని,వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో,రాయితీల పేరుతో,ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు.విద్య శాఖ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని యెడల ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,శివాజీ,సుభోద్ పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ సొసైటీ చైర్మన్



**కబురు న్యూస్ మద్నూర్ ఫిబ్రవరి 28**
మద్నూర్ మండలంలోని పెద్దతడుగురు గ్రామంలో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు మాజీ సొసైటీ చైర్మన్ కొండ గంగాధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజు, ఈరన్న, సుభాష్, కొండవర్ సుభాష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల శాఖ అధికారులను నిర్బంధించిన రైతులు...



**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 28..**
బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని సాలూర క్యాంపు గ్రామంలో శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులను రైతులు నిర్బంధించారు. సాలూర మండలంలోని సాలూర క్యాంప్, ఫతేపూర్, జాడి గ్రామాలలో ఉన్న భూములను సాగు చేసేందుకు ఇప్పటి



వరకు నిజాంసాగర్ డి.28 కెనాల్ ద్వారా చుక్క నీరు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు నీరందక పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఈ సందర్భంగా అధికారుల వైఖరిని నిరసిస్తూ ఇరిగేషన్ అధికారులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించడం జరిగిందని రైతులు తెలిపారు. వెంటనే సాగు నీరు అందించేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# టిప్పర్ ఢీకొని నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు...





## - ప్రధాన రహదారిపై పడ్డ విద్యుత్ తీగలు..
## - తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం..

**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 28**
బాన్సువాడ పట్టణ శివారులోని కొయ్యగుట్ట చౌరస్తా సమీపంలో ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేస్తున్న కీస్టోన్ సంస్థకు చెందిన టిప్పర్ వాహనం విద్యుత్ స్తంభానికి ఉన్న తీగలకు తగిలి వెళ్లడంతో రెండు స్తంభాలు విరిగి విద్యుత్ తీగలు రోడ్డుపై పడడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో వాహనాల రాకపోకలు లేకపోవడంతో ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. ప్రధాన రహదారిపై 15 నిమిషాల పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రమాదం జరిగిన సంస్థకు చెందిన నిర్వాహకులు అక్కడ లేకపోవడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన స్థలికి చేరుకున్న విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.రోడ్డు నిర్మాణ పనులను నిర్లక్ష్యంగా వహిస్తున్న సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# యఫ్ జాడ్ కార్ కేర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కబురు న్యూస్ కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని హెచ్ ఏ యల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై యఫ్ జాడ్ కార్ కేర్ ను ప్రారంభించారు..అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... యఫ్ జాడ్ కార్ కేర్ మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని యువతి, యువకులు నైపుణ్యత ఉన్న రంగాలలో ముందుకెళ్లాలని కోరారు..

ఈ కార్యక్రమంలో జహంగీర్ భాయ్, మహమ్మద్ మజారుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, మహమ్మద్ షరీఫ్ ఖురేషి, జావిద్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.........

# విద్యుదాఘాతంతో వ్యక్తి గతనం మృతి

**కబురు న్యూస్ కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28**
తను పనిచేస్తున్న పరిశ్రమలోనే విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతిచెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బండి కరుణ కుమార్ వయసు (41) సం. లు అనే వ్యక్తి సుభాష్ నగర్ లో గల మయూరి అసోసియేట్ ప్రింటింగ్ పరిశ్రమలో పేపర్ కటింగ్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. కాగా శుక్రవారం ఉదయం 9.30 గంటలకు పేపర్ పోలింగ్ మెషిన్ ను ఆన్ చేయడానికి పవర్ ప్యానెల్ వద్దకు వెళ్లాడు. పవర్ బటన్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడే కుప్పకూలిపోయాడు. తన తోటి కార్మికులు వెంటనే అతడిని షాపూర్ నగర్ లోని రామ్ రాజ్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ కరుణ కుమార్ ను పరిశీలించిన డాక్టర్లు మృతిచెందినట్లు ధృవీకరించారు. కాగా మృతుడి తమ్ముడు తరుణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు............

# హైమద్ పూరలో చికెన్ మేళా

## - చికెన్ తింటే హానికరమేమి కాదు అంటూ,లిమ్రా చికెన్ సెంటర్ అవగాహన...


**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, ఫిబ్రవరి 28 :**
ఉచితంగా చికెన్ పకోడీ,చికెన్ ఫ్రై,చికెన్ కర్రీ,కోడిగుడ్లు అందిస్తూ స్టాళ్లు ఏర్పాటు చేయడంతో నిజామాబాద్ నగరంలో ప్రజలు ఒక్కసారిగా ఏగబడ్డారు.నిజామాబాద్



నగరంలోని బోధన్ బస్టాండ్ దగ్గరలోని హైమద్ పుర కాలనీలో చికెన్ సెంటర్ యాజమాన్యుల ఆధ్వర్యంలో ఉచితంగా చికెన్ అందజేయడంతో అక్కడి ప్రజలు ఎగబడి మరి లొట్టలేసుకుంటూ తిన్నారు.ఈ సందర్భంగా చికెన్ సెంటర్ యజమానులు మాట్లాడుతూ,కొన్నిచోట్ల బర్డ్ ఫ్లూ అంటూ వచ్చిన వార్తలు వాస్తవమేనని,కానీ మన నిజామాబాద్ చుట్టుపక్కల ఉన్న కోళ్ల ఫాంలలో శుభ్రంగా,కోళ్లకు ఎలాంటి వైరస్లు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.చికెన్ తినడం వల్ల ఇప్పటివరకు ఇక్కడ ఎవరికీ ఈ వ్యాధి రాలేదని చెప్పుకొచ్చారు.చికెన్ తినడం వల్ల చికెన్ వల్ల మంచి ప్రోటీన్లు అందుతాయని ఏలాంటి అపోహలు లేకుండా చికెన్ తినవచ్చని చెబుతున్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దు...
- పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు...
- వీ.సీ ద్వారా కలెక్టర్లు,ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష...







**కబురు న్యూస్,నిజామాబాద్, ఫిబ్రవరి 28 :** కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లు,ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ,ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తీసుకురావడం మొదలుకుని, పరీక్షలు ముగిసిన మీదట ఆన్సర్ షీట్లను నిర్ణీత పాయింట్ కు తరలించేంతవరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్ లు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏఎన్ఎం లు, ఆశా వర్కర్ లతో పాటు ఏ ఒక్కరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు ప్రారంభం కావడానికి ముందే కేంద్రాలను సందర్శించి తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అన్నది పరిశీలించాలని తహశీల్దార్లకు సూచించారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ రవీందర్ కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అన్నారు. విద్యార్థులు సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, వార్షిక పరీక్షలకు సంబంధించి వారికి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఐఈఓ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఐఈఓ టి.రవికుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జ్ జిల్లా రిజిస్ట్రార్ రమేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఈఓ అశోక్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31లోపు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం రిబేటు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి...
- మున్సిపల్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు...
- కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ 08462 - 220183...



**కబురు న్యూస్,నిజామాబాద్,ఫిబ్రవరి 28 :** ప్లాట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి మార్చి 31వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకునే వారికి ప్రభుత్వం 25 శాతం రిబేటు సౌకర్యాన్ని వర్తింపజేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. నాన్ లేఅవుట్ ప్లాట్లు కలిగి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి శుక్రవారం సాయంత్రం ఎల్.ఆర్.ఎస్ అంశంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. అనంతరం కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నాన్ లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు రిబేటు సదుపాయం కల్పించినందున, ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. 2020 ఆగస్టు 26వ తేదీ లోపు దాఖలైన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు మాత్రమే ఇదివరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించగా, ప్రస్తుతం ఆ గడువును ప్రభుత్వం ఎత్తివేస్తూ కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ కోసం దరఖాస్తులు చేసుకునే వారికి తగిన సమాచారం తెలియజేస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అదేవిధంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోనూ కంట్రోల్ రూమ్ నెంబర్ 08462 - 220183 కు కార్యాలయాల పని వేళల్లో సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. కాగా, పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్రంగా పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి, ఇరిగేషన్ ల్యాండ్ వంటి అంశాలను పక్కాగా పరిశీలన జరపాలన్నారు. రఖాస్తుదారులను అనవసర ఇబ్బందులకు గురిచేయకూడదని, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తే, వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా అది ప్రైవేట్ స్థలమేనా లేక ప్రభుత్వ స్థలమా అన్నది అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా నిర్ధారించుకోవాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పాదదర్శకంగా,వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ప్రగతి కనిపించేలా అంకితభావంతో పని చేయాలని, వారం రోజుల అనంతరం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాక్లూర్ పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



- గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శన...





**కబురు న్యూస్,నిజామాబాద్, ఫిబ్రవరి 28 :** మండల కేంద్రమైన మాక్లూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలియాతండాలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు,రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి పీ.హెచ్.సీ నిర్వహణ తీరును గమనించారు. అన్ని రకాల ఔషధాలు సరఫరా అవుతున్నాయా అని ఆరా తీశారు. రక్తపోటు,డయాబెటిక్ పరీక్షలు ప్రతి రోజు సగటున ఎంత మందికి నిర్వహిస్తున్నారు,రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాక్సినేషన్ రూంను సందర్శించి శీతలీకరణ ఉంచిన వాక్సిన్ లను, స్టోర్ రూంలో మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసేలా సిబ్బందిని కేటాయించాలని స్థానిక ఎంపీఓ ను ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఎలియాతండాలో గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకులాన్ని సందర్శించి, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. కొత్త బియ్యం కేటాయించడం వల్ల అన్నం కాస్తంత మెత్తగా అవుతోందని నిర్వాహకులు తెలుపగా, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, వంట నూనె ప్యాకెట్లు, పసుపు, కారంపొడి ప్యాకెట్లను, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట మాక్లూర్ డిప్యూటీ తహసీల్దార్ పద్మలత, గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విద్యారాణి తదితరులు ఉన్నారు.

# మహిళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరం





- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్...



**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28 :** మహిళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా 'పొదుపు చేసే మహిళా సాధిస్తుంది ఘనత' అనే అంశం పై లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు డబ్బులను పొదుపు చేసుకోవడానికి బడ్జెట్ను రూపొందించుకోవాలని, అనవసరమైన ఖర్చులను తగ్గించి, వ్యాపార లావాదేవీల ద్వారా లాభాలు ఆర్జించడమే కాకుండా, ఆర్థికపరమైన నిర్వహణ అంశాల గురించి కూడా అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. వేతనాలు పొందేవారు, వ్యాపారాలు చేసేవారు, గృహిణులు సురక్షితమైన పొదుపు మార్గాలను ఎంచుకొని భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు పొదుపు చేసుకోవాలని హితవు పలికారు. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల నుంచి వివిధ అవసరాల కోసం రుణాలు తీసుకుంటే అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని, తద్వారా ఆర్థికంగా నష్టం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక అక్షరాస్యతను పాటించడం ద్వారా ఆర్థిక పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా చేసిన ప్రభుత్వానికి అభినందనలు

కబురు న్యూస్, కోరుట్లరూరల్ ఫిబ్రవరి28



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నందుకు రైతులు చాలా ఆనందంగా ఉన్నారని పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్ అన్నారు నియోజకవర్గంలోని పైడిమడుగు సహకర సంఘం ద్వారా గతంలో 501 టన్నుల యూరియా సరఫరా జరిగేదని ఇప్పుడు 11 నెలల కాలానికి గాను 450 టన్నుల యూరియాసరఫరా చేయడం జరిగిందని ఇంకా రానున్న రోజుల్లో యూరియా కూడా సరఫరా జరుగుతుందని అన్నారు కొందరు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కానీ నిన్న విమర్శించిన రైతులే ఒక్కొక్కరు మూడెకరాల రైతు 39 బస్తాల ఏరియా తీసుకెళ్లారని అలాగే నాలుగు ఎకరాల రైతు 29 బస్తాల తీసుకెళ్లారని ఒక ఎకరానికి మొక్కజొన్న కు మూడు బస్తాల వాడాలి వరి రెండు బస్తాలు యూరియా మాత్రమే రైతులు వినియోగిస్తారని ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకొని మళ్ళీ ప్రభుత్వాన్ని విమర్శించడం ఇకనైనా ప్రతిపక్షాలు మానుకోవాలని మరిపెల్లి జనార్ధన్ సూచించారు ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు అసిరెడ్డి రాజేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ ఎదండి మోహన్ రెడ్డి నరాల రాజశేఖర్ చిలువేరి సతీష్ తదితరులు ఉన్నారు

## డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పెన్నులు ,పరీక్ష ప్యాడులు పంపిణీ .

కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 28.



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం డబ్బా గ్రామ యువకులు శ్రీ కోటి శ్రీనివాస్ , మా డబ్బా గ్రామ పిల్లల కోసం సేవా భావం తో ఉచితంగా పెన్నులు, పరీక్ష ప్యాడులు అందజేశారు. వీరి మిత్ర బృందం పొట్టి నవీన్ , సమ్మెట నితీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లింగం పెల్లి లక్ష్మి, ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ , చిలుముల రాజేష్ , ఆడెపు నరేష్ ,, అల్లాడి హరి ప్రసాద్, , బొల్లు శంకర్ వేముల నర్సయ్య విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్ ఆర్ టి సి ఉద్యోగుల సేవలు మరువలేనివి.

- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్.

కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 28.



జగిత్యాల జిల్లామెట్పల్లి బస్ డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న భీమనాతి ప్రభాకర్ కు శుక్రవారం బస్ డిపోలో ఘనంగా సన్మా నించారు. ఈ సన్మాన సభకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని మాట్లాడుతూ టీ జి ఎస్ ఆర్ టి సి లో పనిచేసే ఉద్యోగులందరికీ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే అన్నారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని అన్నారు. వృత్తిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా పనిచేసిన వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. టీజీఎస్ఆర్టిసి లో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగి సేవలు ప్రయాణి కులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. అనంతరం బంధువులు, స్నేహితులు ప్రభాకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తో పాటు మెట్పల్లి ఎస్ టి ఐ ప్రమీల, ఆఫీస్ సూపరింటెంట్, మెట్పల్లి బస్టాండ్ స్టేషన్ మాస్టర్ సురేష్, నగేష్, రాజశేఖర్, రాములు, టీ జీ ఎస్ ఆర్ టి సి ఉద్యోగులు, భీమనాతి సత్యం, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నగరం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



కబురు న్యూస్, నిజాంపేట్......

నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంటరానితనం కులవ్యవస్థ 2 గ్లాసుల పద్ధతి దేవాలయాల ప్రవేశం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఏవైనా జరిగాయా అలాంటి ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులు తెలిపారు. పౌరహక్కుల దినోత్సవం ప్రతి నెల చివరి రోజున మండలంలోని ఏదో ఒక గ్రామంలో ఏర్పాటుచేసి అక్కడ ఉన్న ప్రజలకు ఈ సమస్యల పైన అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఇమాద్, కార్యదర్శి ఆరిప్ హుస్సేన్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

**కమ్యూనిటీ మొబిలైజేషన్ కోఆర్డినేటర్ యుగంధర్**

వనపర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉమాదేవి గారి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన విజ్ఞానమేలాను జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ కోఆర్డినేటర్ యుగంధర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల ప్రయోగాలను తిలకించారు. చాలా బాగున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ సీవీ రామన్ గారు రామన్ ఎఫెక్ట్ ప్రయోగంతో భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను, ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేశారన్నారు. ఈ ప్రయోగం వలన సర్ సివి రామన్ గారికి ప్రపంచ ప్రఖ్యాత నోబుల్ బహుమతి కూడా రావడం జరిగిందన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన ఆమ్లాలు , క్షారాలు గుర్తించడము, వివిధ



రకాల దర్పణాలు మరియు కటకాలు ఆర్కిమెడిస్ సూత్ర ఆధారంగా రాయి బరువులు కనుగొనుట, హైడ్రాలిక్ మిషన్ ఉపయోగించి అతి బరువైన వస్తువులను సులభంగా పైకెత్తుట మరియు దించుట, న్యూటన్ మూడవ సూత్రం ఆధారంగా రాకెట్లు పనిచేయటం, మైక్రోస్కోప్ ను ఉపయోగించి పత్ర రంధ్రాలను మరియు ఉల్లిపాయ కణాలను పరిశీలించుట, గాలి యొక్క ధర్మాలను గురించి తెలియజేయడం,మానవ శరీర నిర్మాణ భాగాలను తెలుపు ప్రయోగము , బ్యూరెట్, పిప్పెట్టు ఉపయోగము మైక్రోస్కోప్ వినియోగము,కాంతి పరావర్తనము మరియు వక్రీభవనం గురించి వివరించే ప్రయోగము మొదలైన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. వీటితో పాటు భౌతిక, రసాయనిక మరియూ జీవ శాస్త్రాల కు సంబందించిన అనేక ప్రయోగాలు విద్యార్థులు ప్రదర్శించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు సైన్స్ యొక్క ప్రత్యేకతను వివరిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలని అన్నారు. ఈనాడు ప్రపంచంలో ఏ మూలన చూసిన వైజ్ఞానిక అభివృద్ధి కనబడుతుంది,కావున విద్యార్థులు పాఠశాల దశ నుంచి సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని భవిష్యత్తులో దేశాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైన్స్ ఉపాధ్యాయులందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దేదీప్యమానంగా సాగిన కనక సోమేశ్వరుడి రథోత్సవ వేడుక

కబురు న్యూస్, మల్లాపూర్ ఫిబ్రవరి 28

గత నాలుగు రోజులుగా మల్లాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ కనక సోమేశ్వర వారి మహోత్సవాలలో మూడవ రోజు కొండ క్రింది ప్రాంతంలో జాతర మహోత్సవం జరిగినది ఈ జాతరలో ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ జిల్లాల నుండి వచ్చిన అనేకమంది భక్తుల శైవ నామస్మరణతో జాతర ప్రాంగణం మార్మోగింది గురువారం ఉదయం నుండే స్వామివారిని దర్శించుకోవడం మరియు రాత్రి జరిగే జాతరలో శోభాయ మానమైన స్వామివారి రథోత్సవ వేడుకకు అనేక ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భక్తులు రాత్రి 12 గంటల వరకు వేలాది భక్తులు వేచి ఉన్నారు రాత్రి 12 గంటలకు కనక సోమేశ్వర స్వామి వారి దీక్షాపరులు స్వామివారి రథాన్ని అలాగే రథోత్సవ వేడుకను స్వామి వారి కృపా కటాక్షలతో నిర్వహించారు అత్యంత దేదీప్యమానంగా జరిగిన రథోత్సవ వేడుకలో దేదీప్యమానంగా విద్యుత్ కాంతులతో విరజిల్లుతున్న



స్వామి వారి దివ్య రథములో స్వామి వారిని దర్శించుకున్న భక్తుల శివ నామస్మరణతో కన్నుల పండుగ జరిగింది ఇట్టి వేడుక కోసం దేవాదాయ కమిటీ చైర్మన్ సంఘ గంగా రాజం ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా పలు సౌకర్యాలు



కల్పించారు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బలగం పటిష్టమైన భద్రతను అందించారు

# లెజెండ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

- విద్యతోపాటు సాంకేతిక
- పరిజ్ఞానంపై దృష్టి సారించాలి
- కరస్పాండెంట్ ఎస్ రాజయ్య

కబురు న్యూస్, కరీంనగర్, ఫిబ్రవరి,28

విద్యార్థులు విద్యతోపాటు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని స్థానిక భగత్ నగర్ లోని లెజెండ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎస్ రాజయ్య సూచించారు.సమాజంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. పాఠశాలకు చెందిన



520 మంది విద్యార్థులు 326 ప్రదర్శనలు ఇచ్చారు.సైన్స్, టెక్నాలజీ విభాగాల్లో విద్యార్థుల ఆవిష్కరణలు, వినూత్న ప్రయోగాలు, శాస్త్రీయ దృక్పథంతో రూపొందించిన ప్రాజెక్టులు ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ 1928లో భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏటా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు.సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల నిర్వహణతో





విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందుతుందన్నారు. విజ్ఞాన పఠనంలో విద్యార్థుల ఆసక్తిని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సైన్స్ ఫెయిర్ లో విభిన్న అంశాలను ప్రదర్శించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఆధ్యాపకులు అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం దేవానంద్, వైస్ ప్రిన్సిపల్ సదయ్య ఎన్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు

**- టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న టైలర్స్ ను ప్రభుత్వం ఆదుకోవాలి**
**- మేర సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్**

కబురు న్యూస్, ధర్మారం ఫిబ్రవరి28:

ఏళ్ల తరబడి నుండి టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న టైలర్ లను ఆదుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందించాలని మేర సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను అలయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేరు కుల వృత్తిదారుల అందరిని శాలవలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మేరు కుల వృత్తిదారుల అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ: ఏళ్ల తరబడి నుండి టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న టైలర్ లను ఆదుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ



రుణాలను అందించాలని వారు కోరారు. మేరు కులాలకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.అంతేగాక మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జీల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. రెడీమేడ్ రంగం విస్తరించడంలో టైలరింగ్ కు గిరాకులు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు. చేతివృత్తులను కాపాడుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేస్తే చేతివృత్తులకు చేతినిండా ఉపాధి అవకాశాలు లభిస్తుందని తెలిపారు.ఈ వృత్తిమీద ఆధారపడి ఎంతోమంది వివిధ కులాలకు చెందిన వారు జీవిస్తున్నారని ముఖ్యంగా మేర కుల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న కులవృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మేర కులవృత్తిదారులను బిసి-డి నుండి బిసి-ఏ కు మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా 258 జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బైరి చంద్రమౌళి, బొల్లం మల్లేశం, వేముండ్ల సుభాష్, కోశాధికారి కందుల సతీష్, క్లబ్ గౌరవ సభ్యులు గుర్రం సత్యనారాయణ, సంఘం ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, ఉపాధ్యక్షులు మామిడి శెట్టి చిన్న కొండయ్య, మామిడి శెట్టి తిరుపతి, మామిడి శెట్టి పెద్ద కొండయ్య, కందుల మల్లేష్, కొత్తకొండ నగేష్, కొత్తకొండ కిష్టయ్య, రాపర్తి గంగాధర్, ఓదెల శ్రీనివాస్, ఓదెల రమేష్, ఓదెల సంతోష్, కొట్టూరి శ్రీనివాస్, కొట్టూరి వెంకటేశం, గట్ల మధుకర్, గట్ల అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మామునూర్ ఎయిర్ పోర్ట్ కి కేంద్రం గ్రీన్ సిగ్నల్ - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**కబురు న్యూస్, హైదరాబాద్ ఫిబ్రవరి 28**
వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని మంజూరీ చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలియజేసినట్లు మంత్రి తెలిపారు. మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ (Airport Authority of India) అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి పలుదఫలుగా చర్చలు జరిపి ప్రాజెక్టు పట్టాలెక్కించడంలో చొరవ చూపడంతోనే ఇవ్వాల అన్ని అనుమతులు మంజూరీ అయ్యాయని మంత్రి తెలిపారు.

గత పదేండ్లుగా పెండింగ్ లో ఉన్న NOC అడ్డంకిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి %NOC% ఇచ్చేలా చేశారు. దీంతో HAIL తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ NOCఇచ్చారు. ఇప్పుడు ఈ NOC ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించిందని మంత్రి తెలిపారు. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలిపినట్లు మంత్రి వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో.. ఎయిర్ పోర్టు నిర్మాణం మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

విమానాశ్రయ ప్రాధికార సంస్థ (AAI) UO నోట్ నెం. PLG/501/Warangal /2025/80 తేదీ 03.02.2025 ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం 05.12.2024 మరియు 17.11.2024 తేదీలలో పంపిన లేఖలను ప్రస్తావిస్తూ, హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (HIAL) మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' (NOC జారీ చేసినట్లు లేఖలో పేర్కొందని తెలిపిన మంత్రి అందుకు సంబంధించిన లేఖను విడుదల చేశారు.

అంతేకాదు, మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కావాల్సిన 253 ఎకరాల అదనపు భూమిని తెలంగాణ ప్రభుత్వం విమానాశ్రయ ప్రాధికార సంస్థ (AAI)కి అప్పగించేందుకు ఇంతకు ముందే 205 కోట్ల రూపాయలను విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి.. ఎయిర్ పోర్టుకు కావాల్సిన అన్ని అనుమతులు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

అదనపు సమాచారం :
కేంద్ర ప్రభుత్వం – హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం :
హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మించేటప్పుడు కేంద్రంతో.. హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (HIAL) సంస్థ చేసుకున్న ఒప్పందంలోని క్లాజ్ 5.2 లో 25 సంవత్సరాల లోపల, 150 కిలోమీటర్ల పరిధిలో ప్రస్తుతం అందుబాటులో ఉండి అభివృద్ధి చేసేవి మరియు మరో కొత్త దేశీయ/అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుమతించరాదని ఆనాడు HIALకేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దీంతో ఈ పరిధిలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మరో ఎయిర్ పోర్టు నిర్మాణం జరగలేదు.

అయితే, రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి అభ్యర్థన మేరకు HAIL తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అంగీకారం తెలిపింది.

కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి గారు పలుదఫలుగా చర్చలు జరిపి ప్రాజెక్టు పట్టాలెక్కించడంలో చొరవ చూపడంతోనే ఇవ్వాల అనుమతులు మంజూరీ అయ్యాయని మంత్రి తెలిపారు.

# ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 'మినీ ఇండస్ట్రియల్ పార్క్

**కబురు న్యూస్, హైదరాబాద్ ఫిబ్రవరి 28 ,**




లక్డీకాపూల్ రెడ్ హిల్స్ లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ టీసీసీఐ) భవన్ లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్ ప్రైజెస్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన "రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎంఎస్ఎంఈ(ఎంఎస్ఎంఈ) 2024: ఎ టోకెన్ ఆఫ్ గ్రాటిట్యూడ్ టూ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ" కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ లి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 'మినీ ఇండస్ట్రియల్ పార్క్'ను మహిళల కోసం అభివృద్ధి చేస్తాం. ఈ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తాం. అన్నారు

ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే ఈ సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్ లో దళితులకిచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. కాంగ్రెస్ అంటేనే దళితులు.. దళితులు అంటేనే కాంగ్రెస్. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే.

ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. 2017 నుంచి సబ్సిడీల కింద పారిశ్రామికవేత్తలకు అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైగా ఉన్నాయి. వీటిలో రూ.2200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాలి. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెల(మార్చి) చివరి నాటికి రూ.300 కోట్లు చెల్లిస్తాం.

దేశంలో ఎక్కువ మంది కార్మికులు ఎంఎస్ఎంఈ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. కానీ.. దురదృష్టవశాత్తు ఇప్పటీ వరకూ ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకంగా పాలసీ అంటూ ఏదీ లేదు. రాహుల్ గాంధీ సూచనల మేరకు మేం ప్రత్యేకంగా పాలసీని తీసుకొచ్చాం. క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా అధ్యయనం చేసి.. నిపుణులను భాగస్వామ్యం చేసి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పాలసీని రూపొందించాం. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల కోరిక మేరకు.. వారికి మరింత ప్రయోజనం చేకూరేలా ఈ పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ ను తయారు చేస్తాం.

ప్రొక్యూర్ మెంట్, కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తాం. శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రత్యేక పాలసీలను తీసుకొస్తాం. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటాం. పరిశ్రమల స్థాపనలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది.

బ్యాంక్ ల నుంచి రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. కుటీర పరిశ్రమలకు అండగా నిలుస్తాం. వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటాం.

ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందం తమిళనాడు, కర్ణాటకలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంది. ఆయా ప్రభుత్వాలు దళిత పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలపై ప్రత్యేకంగా అధ్యయనం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటుంది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, కడియం శ్రీహరి, రాంచందర్ నాయక్, మందుల సామెల్, వెడ్మ భోజ్జు, నాగరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టాలి

**- రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు డిమాండ్**

**కబురు న్యూస్, హైదరాబాద్ ఫిబ్రవరి 28**
దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిజంగా బిసి బిడ్డ అయితే దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టాలని పలువురు రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు డిమాండ్ చేశారు. తద్వారా జనాభా ప్రతిపాదికన చట్టసభలతో పాటు విద్యా, ఉద్యోగల్లో రిజర్వేషన్లు అమలు చేసి దశబద్దాల కాలంగా సామాజికంగా ఆర్థికంగా వెనకబాటుకు గురవుతున్న బిసి వర్గాల ప్రధాని ఓ బిసి బిడ్డగా న్యాయం చేయాలన్నారు. బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్ దేశ జన గణనలో కుల గణన, బిసిలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు జనాభా ప్రతిపాదిక స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి. చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ , బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, బత్తుల సిద్దేశ్వర్, బిసి టైమ్స్ సూర్యారావులు ప్రసంగించారు. దేశ జన గణనలో బిసి కులగణన , బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు జనభా ప్రతిపాదికన నిధులు, తదితర డిమాండ్ల సాధన కోసం రానున్న కాలంలో అన్ని బిసి సంఘాలు, శక్తులు, వక్తులు, ఐక్య కార్యచరణగా ఏర్పడి ఉద్యమాలను నిర్మించేందుకు ముందుకు రావాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం బిసిలందరికీ పిలుపునిస్తూ తీర్మానించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు స్వాగతం పలికగా, ఉప ప్రధాన కార్యదర్శి



నేదునూరి రాజమౌళి వందన సమర్పణ చేశారు. ఈ రౌండ్ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బొడ్డుపల్లి కృష, చింతకింది కుమార స్వామి, ఎల్. శ్రవ, ఎశాల అశోక్, కల్లెం కృష్ణ, కె.ప్రమీల, దీటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

జనాభా దమాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందే : కూనంనేని సాంబశివరావు
ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉత్పత్తి కులాలైన బిసిల వెనకబాటు తనం అంతం కావాలంటే వారికి సామాజికంగా , ఆర్థికంగా రాజకీయంగా ప్రభుత్వాలు చేయూతను అందించాల్సిన అవసరముందన్నారు. ఇందుకు ఏకైక మార్గం జనాభా దమాషా ప్రకారం బిసిలకు చట్టసభలతో పాటు విద్య , ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ఆర్థింగా వారిని బలోపేతం చేసేందుకు బడ్జెట్ సైతం వారి జనాభా ఎంతో అంతా వాటా ఇవ్వాల్సిందేనన్నారు. వీటిని సాధించేందుకు జరిగే ప్రతి పోరాటంలో సిపిఐ పార్టీ ప్రత్యేక్షంగా, పరోక్షంగా సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా బిసి రిజర్వేషన్, ఎస్ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సనాహ్నాలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం బిసి రిజర్వేషన్ చట్టంతో సరి పెట్టకుండా ఖచ్చింతంగా అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా ఒత్తిడి తీసుకు వస్తామని తెలిపారు.

బిసి ఉద్యమాలకు జాతీయ స్థాయిలో సిపిఐ మద్దతు : అజీజ్ పాషా అజీజ్ పాషా మాట్లాడుతు బిసి సమస్యల సాధన కోసం సిపిఐ పలు సందర్భాల్లో పార్లమెంట్ పాటు ప్రత్యేక్ష ఉద్యమాల ద్వారా ప్రభుత్వాల ఒత్తిడి తెచ్చామన్నారు. బిసిలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో న్యాయం జరగాలంటే ఐక్యంగా ఉద్యమించాలని , ఈ ఉద్యమాలకు జాతీయ స్థాయిలో కూడ సిపిఐ సంపూర్ణ మద్దతును ఇస్తుందని తెలిపారు.

బిసి కార్పోరేషన్లు పునరుద్దరించాలి : బొమ్మగాని ప్రభాకర్
రాష్ట్రంలో బిసిల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసి బిసి కార్పొరేషన్లు పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలంగాణ వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న బడ్జెట్ అన్ని కార్పోరేషన్లుకు నిధులను కేటాయించి వాటిని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిసి కులగణనను స్వాగతిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా సైతం కులగణనను చేపట్టాలని డిమాండ్ చేశారు.

బిజెపి అధికారంలో ఉంటే ఒక మాట లేకపోతే మరో మాట : చిరంజీవులు
దేశంలో రిజర్వేషన్లు కేవలం 50 శాతం మాత్రమే ఉండాలని భారత రాజ్యాంగంలో ఎక్కడ పొందు పర్చలేదని, దేశ ప్రజలకు సమ న్యాయం చేయలేని సుప్రీం కోర్టు ఈ పరిధిని విధించిందని,బిసిలంతా ఏకమైతే ఈ గీత ఇట్టే చెరిగిపోతుందని ఇందుకు అందరూ సంసిద్ధంకావాలని చిరంజీవులు కోరారు. మొదటి నుంచి కూ బిజెపి బిసిల పట్ల ద్వంద విధానాలను పాటిస్తు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని 2010లో పార్లమెంట్ ఆందోళన చేసిన బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత 2018లో అదే పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి రాజ్ సింగ్ బిసి కులగణన చేపడుతామని ప్రకటించి ఆ తర్వాత ఇదే బిజెపి ప్రభుత్వం 2021లో కులగణనకు తాము వ్యతిరేకమని సుప్రీం కోర్డుకు స్టేట్ సమర్పించిందని విమర్శించారు.

రాహుల్ కులం ఏంటో తెల్ప వచ్చు : జాజుల శ్రీనివాస్ గౌడ్
ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ కులం ఏమిటి అని పదే పదే బిజెపి నేతలు ప్రశ్నించడం పట్ల జాజుల శ్రీనివాస్ గౌడ్ ఎద్దెవా చేశారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపడితే రాహుల్ గాంధీ కులం ఏమిటో ఇటే తెలిసిపోదా అని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రశ్నించారు. రాజకీయ లబ్ది కోసం కాకుండా దేశంలో ఉన్న 70 కోట్లమంది బిసిల కోసం ఆలోచించాలని హితవు పలికారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో మేధస్సును మరింత పెంచుతాయి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు...

ఈరోజు 128 – చింతల్ డివిజన్ ఐడిపిఎల్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు నిర్వహించిన "సైన్స్ ఎక్స్పో" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో సైన్స్ ఎక్స్పో ను ప్రారంభించారు.

ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ...వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లోని మేధస్సును మరింత పెంచుతాయని అన్నారు. పిల్లల్లో మేధాశక్తిని వెలికితీసేలా తల్లిదండ్రులు కృషిచేస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల రీజినల్ ఇన్చార్జి పద్మజ, ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి, కో – ఆర్డినేటర్లు వెంకట శివ, మురళీ కృష్ణ, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఎర్వ సాయి కిరణ్, శశి తదితరులు పాల్గొన్నారు.

# జయప్రద సోదరుడు రాజబాబు మృతి!!!



ప్రముఖ నటి – మాజీ రాజ్యసభ మరియు లోక్ సభ సభ్యురాలు జయప్రద సోదరుడు రాజబాబు (65) ఈరోజు (ఫిబ్రవరి 28) మధ్యాహ్నం మృతి చెందారు. "రాజమండ్రి రోమియోలు, బోరింగ్ పాప" వంటి చిత్రాల్లో హీరోగా నటించి, నిర్మించిన రాజబాబు నెలరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ... అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈయనకు భార్య, కుమారుడు ఉన్నారు!!

# వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో మేధస్సును మరింత పెంచుతాయి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానం



**కబురు న్యూస్, హైదరాబాద్ ఫిబ్రవరి 28**
128 – చింతల్ డివిజన్ ఐడిపిఎల్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు నిర్వహించిన "సైన్స్ ఎక్స్పో" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో సైన్స్ ఎక్స్పో ను ప్రారంభించారు.

ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ...వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లోని మేధస్సును మరింత పెంచుతాయని అన్నారు. పిల్లల్లో మేధాశక్తిని వెలికితీసేలా తల్లిదండ్రులు కృషిచేస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల రీజినల్ ఇన్చార్జి పద్మజ, ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి, కో – ఆర్డినేటర్లు వెంకట శివ, మురళీ కృష్ణ, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఎర్వ సాయి కిరణ్, శశి తదితరులు పాల్గొన్నారు.



# మరో ఓటీటీలోకి 'ప్రతినిధి 2'.. ఎక్కడంటే!

కబురు సినిమా ఫిబ్రవరి28

నారా రోహిత్ హీరోగా రాజకీయ నేపథ్యంలో రూపొందిన సినిమా 'ప్రతినిధి 2' . ఆయన గతంలో నటించిన 'ప్రతినిధి'కి సీక్వెల్‌గా పాత్రికేయుడు మూర్తి దేవప్తపు తెరకెక్కించారు. ఇప్పటివరకు 'ఆహా' వేదికగా అందుబాటులో ఉన్న ఈ చిత్రం ఇప్పుడు మరో ఓటీటీలోనూ స్ట్రీమింగ్‌కు వచ్చింది. సన్ నెక్స్ట్‌లోనూ ఈ సినిమా అందుబాటులోకి వచ్చినట్లు తెలుపుతూ సంస్థ పోస్ట్ పెట్టింది. 'సత్యం కోసం పోరాటం చేసే ఒక మనిషి కథ' అంటూ సన్ నెక్స్ట్ తన పోస్ట్‌లో రాసింది.కథేంటంటే: నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చి ప్రశ్నించే జర్నలిస్ట్ చే అలియాస్ చేతన్ (నారా రోహిత్). చిన్నప్పుడు తన జీవితంలో జరిగిన సంఘటనలు ఆయన గమ్యాన్ని నిర్దేశిస్తాయి. ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేసే చేతన్‌ని ఎన్.ఎన్.సి ఛానల్ ఏరికోరి సీఈఓగా నియమిస్తుంది. రాజకీయ నాయకులు చేస్తున్న అక్రమాలని చాకచక్యంగా వెలుగులోకి తీసుకొస్తూ వారి జీవితాల్నే ప్రభావితం చేస్తాడు. అదే సమయంలో ముఖ్యమంత్రి ప్రజాపతి (సచిన్ ఖేడ్‌కర్)పై హత్యాయత్నం జరుగుతుంది. మరి, ఆ హత్య వెనక ఉన్నది ఎవరు? సీబీఐ పరిశోధనలో ఎలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి?చేతన్ చేసిన పోరాటం ఏంటి? అన్నది మిగతా కథ.

# మరణించిన భర్తను తిరిగి తీసుకొచ్చేందుకు భార్య ప్రయత్నం

కబురు సినిమా ఫిబ్రవరి28:

ముంబయిలో జరిగే వెంచ్ ఫిలిం ఫెస్టివల్‌కి ఓ ప్రత్యేకత ఉంది. భారతీయ తొలి హారర్ ఫిలిం ఫెస్టివల్‌గా ఇది గుర్తింపుని సొంతం చేసుకుంది. ఐదవ పర్యాయం చిత్రోత్సవాలు గురువారం మొదలయ్యాయి. గత నాలుగేళ్లలాగే ఈసారి కూడా హారర్, సైన్స్, ఫిక్షన్, ఫాంటసీ చిత్రాల్ని ప్రదర్శిస్తున్నారు. శ్రుతిహాసన్ నటించిన 'ది ఐ' ప్రదర్శనతో మొదలైన ఈ చిత్రోత్సవాలు, మార్చి 2 వరకూ జరుగుతాయి. డాఫ్నే ష్మోన్ దర్శకత్వం వహించిన చిత్రమిది. శ్రుతిహాసన్ , మార్క్ రౌలీ జోడీగా నటించారు. గ్రీస్, ఏథెన్స్ తదితర లొకేషన్లలో చిత్రీకరణ చేసుకున్న ఈ సినిమా ఇప్పటికే లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో, గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది. వెంచ్ చిత్రోత్సవాలతో ఈ సినిమా అంతర్జాతీయ ప్రేక్షకుల దృష్టిని మరింతగా ఆకర్షిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దయానా అనే యువతి తన భర్త కోసం చేసే ప్రయాణమే ఈ చిత్రం. చనిపోయిన తన భర్తని ఆమె తిరిగి తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఎలాంటివన్నది కీలకం. శ్రుతిహాసన్ మాట్లాడుతూ "బంధాలు, భావోద్వేగాలు, అతీంద్రీయ శక్తుల చుట్టూ సాగే ఈ తరహా కాన్సెప్ట్‌లంటే ఎంతో ఇష్టం. మొత్తం మహిళల నేతృత్వంలోని నిర్మాణ సంస్థలో ఈ ప్రాజెక్ట్ రూపొందడం, అందులో నేను నటించడం ఆనందంగా ఉంది" అన్నారు



శ్రుతి హాసన్



# బధిర యువతిగా పూజ?

కబురు సినిమా ఫిబ్రవరి28:

తమిళ చిత్రసీమలో ప్రస్తుతం పూజా హెగ్డే హవా కనిపిస్తోంది. ఆమె.. సూర్య కలిసి నటించిన 'రెట్రో' మేలో విడుదల కానుండగా.. విజయ్‌తో చేస్తున్న 'జన నాయగన్', లారెన్స్‌తో చేస్తున్న 'కాంచన 4' చిత్రీకరణ దశలో ఉన్నాయి. వీటితో పాటు రజనీకాంత్ 'కూలీ' సినిమాలోనూ ఓ ప్రత్యేక గీతంలో సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు 'కాంచన 4'కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. లారెన్స్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. స్వయంగా తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో పూజా సవాల్‌తో కూడిన పాత్ర పోషించనున్నట్లు తెలిసింది. ఆమె దీంట్లో బధిర యువతిగా కనిపించనున్నట్లు సమాచారం. అంతేకాదు ఆమె డీగ్లామర్ లుక్‌లో కనిపిస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రంలో పూజతో పాటు నోరా ఫతేహి మరో నాయికగా సందడి చేస్తున్నట్లు ప్రచారం



# అలరించే వినోదాలకు సిద్ధమేనా..!

కబురు సినిమా ఫిబ్రవరి28:

ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ రెండో వార్షికోత్సవం సందర్భంగా త్వరలో ప్రసారం కానున్న పలు చిత్రాలను తాజాగా ప్రకటించింది. "అందరూ పుస్తకాల నుంచి పాఠాలు చెప్తే మా వ్యాస్ సర్ మాత్రం కథలతో చెప్తారు" అంటూ నటుడు సుమంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'అనగనగా' సినిమాను, "టౌన్‌కి కొత్త కానిస్టేబుల్ వచ్చింది" అంటూ యువ కథానాయిక వర్ష బొల్లమ్మను 'కానిస్టేబుల్ కనకం'గా పరిచయం చేసింది. అలాగే ఈసారి కచ్చితంగా పాస్ అవుతాం అంటున్న ఏఐఆర్ (ఆల్ ఇండియా ర్యాంకర్స్) సిరీస్‌ను కళాశాల నేపథ్యంలో దర్శకుడు జోసఫ్ క్లింటన్ తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన ప్రేమకథ 'రాజు వెడ్స్ రాంబాయి'. దీన్ని తెలంగాణలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా సాయిలు కాంపాటి రూపొందిస్తున్నారు . 'చిఎస్‌ఎస్‌ఎస్', 'చిడీఎమ్' తదితర చిత్రాలను ప్రకటించింది ఈటీవీ విన్ సంస్థ. "అలరించే వినోదాలకు సిద్ధంగా ఉండండి" అనే వ్యాఖ్యను జోడించింది.

# కన్నప్ప సినిమానే కాదు... జీవిత ప్రయాణం!

కబురు సినిమా ఫిబ్రవరి28:




"నాకు 'కన్నప్ప' కేవలం సినిమానే కాదు... నా జీవితంలో అతి ముఖ్యమైన ప్రయాణం. అచంచలమైన విశ్వాసం, త్యాగానికి సంబంధించిన ఈ కథతో నాకు ఆధ్యాత్మిక బంధం ఏర్పడింది. ఈ ప్రయాణంలో ఎంతోమంది దిగ్గజ నటులు మాతో కలవడం గర్వంగా ఉంది" అన్నారు విష్ణు మంచు. ఆయన ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రం 'కన్నప్ప'. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మాత. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ముంబయిలో టీజర్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కథానాయకుడు అక్షయ్‌కుమార్ మాట్లాడుతూ "చాలా శక్తిమంతమైన కథ ఇది. ఈ అవకాశం నా దగ్గరికి వచ్చినప్పుడు రెండుసార్లు తిరస్కరించాను. కానీ శివుడిగా నేను బాగుంటానని విష్ణు నాపై పెట్టుకున్న నమ్మకమే ఈ సినిమాని నేను ఒప్పుకునేలా చేసింది" అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ "భక్తి, దైవిక శక్తితో నిండిన ఈ కథ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరుతుందని నమ్ముతున్నా. మార్చి 1న టీజర్‌ని విడుదల చేస్తున్నాం" అన్నారు.

# గీత రచయితగా మారిన హీరో రామ్!

కబురు సినిమా ఫిబ్రవరి28:

వెండితెరపై నటనతో మెరుపులు మెరిపించే హీరోలు.. అప్పుడప్పుడు కలం పట్టుకుని తమ రచనా ప్రావీణ్యాన్ని రుచి చూపించడం తరచూ చూస్తూనే ఉంటాం. ఇప్పుడిలాగే తొలిసారి తన కలం బలాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు రామ్. ఆయన ప్రస్తుతం పి.మహేశ్‌బాబు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం కోసం రామ్ తొలిసారి గీత రచయితగా మారినట్లు తెలిసింది. ఈ సినిమా కోసం ఆయన స్వయంగా ఓ ప్రేమ గీతాన్ని రాసినట్లు సమాచారం.



# నవ్వులు పంచుతోంది మజాకా

కబురు సినిమా ఫిబ్రవరి28:

"ప్రేక్షకులు నవ్వుకోవాలనే ఉద్దేశంతో చేసిన సినిమానే 'మజాకా'. థియేటర్లలో ప్రేక్షకులు సినిమాని చాలా ఆస్వాదిస్తున్నారు. మేం కోరుకున్నట్టే స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు సందీప్‌కిషన్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'మజాకా'. రీతూవర్మ కథానాయిక. త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహించారు. రాజేశ్ దండ నిర్మించారు. అన్షు, రావు రమేశ్ కీలక పాత్రలు పోషించారు. శివరాత్రి రోజున విడుదలైన ఈ చిత్రానికి లభిస్తున్న స్పందనపట్ల ఆనందం వ్యక్తం చేస్తూ చిత్రబృందం ఓ వేడుకని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సందీప్‌కిషన్ మాట్లాడుతూ "నటిస్తున్నప్పుడే చాలా ఆస్వాదించాను. పిల్లలు, పెద్దలు థియేటర్లలో నవ్వుకుంటూ సినిమాని చూస్తున్నారు. చివర్లో భావోద్వేగంగానూ కట్టిపడేస్తోంది. పైసా వసూల్ చిత్రమిది" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "కుటుంబమంతా కలిసి చూసే సినిమా ఇది. నవ్వించాలన్న మా ప్రయత్నం నెరవేరింది" అన్నారు. నిర్మాతల్లో ఒకరైన అనిల్ సుంకర మాట్లాడుతూ "థియేటర్లలో జనంతో కలిసి చూస్తే నవ్వులు పదింతలు అవుతాయి. ఆరోగ్యం కూడా పదింతలు పెరుగుతుంది. 'మజాకా' అలాంటి నవ్వులే పంచుతోంది. కామెడీ ఎంత బాగా చేయగలడో సందీప్ ఈ సినిమాతో చాటి చెప్పాడు" అన్నారు. యువతకి ఈ సినిమా చాలా నచ్చింది, తిరుపతి నుంచి విజయయాత్రని మొదలుపెడుతున్నట్టు చెప్పారు నిర్మాత రాజేశ్ దండ. ఈ కార్యక్రమంలో రచయిత ప్రసన్న, దర్శకులు రామ్ అబ్బరాజు, వి.ఐ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com